# సుపుత్రుడు

వడ్డమన్నాటి లక్ష్మీప్రసన్న

***"ఒరే! అబ్బాయ్! పేరంటాని కెవరింటికన్నా వెళ్ళినపుడు చాలా విన్నతనంగా వుంటోందిరా! అయిదారు నవర్సులులో ఓ రెండు బంగారపు గొలుసులు! ఓ రెండు మూడయినా పట్టుచీరలు విలువేసుకొని కొనిపెట్టురా!"***

"ఎంతవుతుందమ్మా మొత్తం ?"

"పెద్దగా ఏమీ అవదు నాన్నా! అంతాకలిపి ఓ నాలుగయిదు వేలు అవుతుంది అంతే!"

"అంత మొత్తమా ? అమ్మా! నాకేమీ పనీ పాటా లేదనుకున్నావా ? నువ్వడిగినవల్లా కొనివ్వటం తప్ప! గొలుసుల్లేవు – గిలుసుల్లేవు! మాట్లాడకుండా కూర్చో!" కొడుకు ధర్మకుమార్ గొంతులోని కాఠిన్యం విని మొదట నిర్ఘాంతపోయి తరవాత "వట్టి పిసినారి వెధవ! తల్లి నోరు తెరచి అడిగితే అలా చస్తాడేం!" అని మనసులోనే అసహ్యించుకొంది అనసూయమ్మగారు

*       *       *

భర్త వైఖరికి ఆశ్చర్యపోయింది – హాలు పక్క గదిలో కుర్చీలో కూర్చుని పుస్తకం చదువుకుంటున్న సుశీల. భర్త–అత్తగారినిలా మాట్లాడటం ఇదివరకెన్నడూ వినలేదామె



*       *       *

"అరేయ్! ధర్మా! పెళ్లి సంబంధాల విషయంలో పలుగురు పెద్దమనుషులు వచ్చేపోయే కొంప కద్రటా మనది! మోడ్రన్ ఆర్టికల్స్ లేకపోతే అంతా నవ్వుతారు గాడ్రెజ్ చెయిర్స్ ఒక డజను .! టీపాయ్‌లు నాలుగు ! ఫ్రేము కుర్చీలు అర డజను ..! సన్‌గ్లాసు డైనింగ్ టేబులు .. ఫాను రేడియో .! సోఫాసెట్ ! యివన్నీ కొంటేగానీ మనింటికి కళ రాదురా! పద బజారెళ్ళి కొనుక్కొద్దాం"

"నాన్నగారూ! యింట్లో తిని కూర్చోక ఏమిటీ పథకాలు ప్రణాళికలూను ?"

"ఏమిట్రా నీ గదమాయింపు ? నాదగ్గర తీసుకున్న పదివేలు ఉందిగదా! నీదగ్గర! అదిలా పారెయ్యి! నీకంత కష్టంగావుంటే నేనే బజార్లకెళ్లి కొనుక్కొస్తాను"

"మీదగ్గర నేను డబ్బు తీసుకున్నానా ? పదివేలా ? అహ్హహ్హా!"

"ఒరే! ఒరేయ్! ఎంతమోసం! కన్నకొడుకువి యింత దారుణాని కొడిగడతావా ? ఆఫీసులో ఏదో కొంపమీదకొచ్చింది తరువాతిస్తానని నేను రిటైరయిన తరువాత నాకు గవర్నమెంటిచ్చిన జి పి ఎఫ్ – గ్రాట్యుటీ తాలూకు పదివేలు తీసుకోలేదూ ?"

"మీ డబ్బు తీసుకునే ఖర్మ నాకేంపట్టింది ? అనవసరంగా అబద్ధాలాడకండి!"

"ఛీ! దుష్టుడా!" వెంకట్రామయ్యగారు చేతులో తలపట్టుక్కూర్చొన్నారు

"ఒరే! అబ్బాయ్! యిది చాలా అన్యాయం! మా ఉసురు తగలకపోదు నీకు ముసలితనంలో కొడుకు తలిదండ్రులకు కలిగించవలసింది సంతోషంరా! సంతాపంకాదు!" దాదాపు ఏడ్చేసింది అనసూయమ్మగారు

"ఏమిటమ్మా! అలావున్నారు ?" అంటూ అప్పుడే స్నేహితురాలు కమల యింటినుండి తిరిగి వచ్చిన కూతురు రాగిణిని అక్కున జేర్చుకొని "ఇక నీకు పెళ్ళయ్యే దిక్కులేదు తల్లీ! నాన్నగారి దగ్గర తీసుకున్న పదివేల మాట వేనెరగనంటున్నాడే మీ అన్నయ్య!" అంటూ వాపోయింది అనసూయమ్మగారు

"పోన్లే! అమ్మా! ఆ డబ్బుతో అన్నయ్యనే ఉట్టి గట్టుకుని ఊరేగమను." అన్నయ్య వైపు ఏహ్యభావంతో చూస్తూ ఉక్రోషంగా అంది రాగిణి.

ఇక ఊరుకోలేకపోయింది సుశీల. భర్త వైఖరి కతనిమీద అసహ్యం ద్వేషం పుట్టుకొచ్చాయామెలో ఆవేశం పట్టలేకపోయింది. విసురుగా పుస్తకాన్ని నేలమీద కొట్టి హాలులో కొచ్చింది

"ఏమండీ! మీకేమన్నా మతి పోయిందా ?" అప్రయత్నంగా అనేసింది.

"నోర్మూయ్! నాకే ఎదురు చెపుతు ధర్మకుమార్ కళ్ళల్లో నిప్పులు కురిపించాడు

"మూస్తాను! కాని ముందు వాళ్ళ డబ్బు వాళ్ళకిచ్చేస్తాననండి! తల్లిదండ్రులను వృద్ధాప్యంలో

పోషించవలసిన బాధ్యత పెళ్లీడుకొచ్చిన చెల్లెలుకు మంచి సంబంధం చూసి పెళ్లి జరిపించవలసిన బాధ్యత మీకుంది... వాటిని విస్మరించి వారిని శోకంపాలు చేయననండి!''

''ఆప్టే పేలకు! ఈ ధర్మపన్నాలు నాకు తెలుసు! కుండ బద్దలుకొట్టి చెపుతున్నాను అందరు చెవులు రిక్కించి వినండి నేను తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వను! నా చెల్లెలి పెళ్లి చెయ్యను! తల్లిదండ్రులు అడిగిన వస్తువులు కొనివ్వను! భార్య మాట వినను! మీ చేతనైంది చేసుకోండి! హహ్హహ్హా!'' సినిమాలో విలన్‌లా అరుస్తూ బయటికెళ్లిపోయాడు ధర్మకుమార్

''ఛీ! దుష్టుడు! దుర్మార్గుడు!'' అందరూ మనసులో అనుకొన్న మాటలవే

* * *

నెల రోజులు గడిచిపోయాయి ధర్మకుమార్‌తో అతని కుటుంబ సభ్యులంతా ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారు ప్రతి సందర్భంలో తమ నిరసన తిరస్కారం తెలుపుతున్నారు వేళకు రావటం ఇంత తిండి తినటం పోలోమంటు వెళ్లిపోవటం ! ఇది ధర్మకుమార్ దినచర్య ఎక్కడికెడుతున్నాడో .? ఏం చేస్తున్నాడో ? ఎవరికి ఏ విషయం తెలియటం లేదు చివరకు తనకన్నా ఏ విషయం చెప్పకపోవటం సుశీల కెంతో బాధనిపించింది ఓసారి రెట్టించి అడిగితే ''నోర్ముయ్!'' అన్నాడు ధర్మకుమార్

* * *

ఆ రోజు ధర్మకుమార్ తలిదండ్రులు . భార్య చెల్లెలు గోష్ఠి తీరియున్నారు చర్చ అంతా ధర్మకుమార్ పైనే ఏమైనా సరే అతనిని విడిచిపెట్టరాదు డబ్బంతా కులాసాలకు విలాసాలకు ఖర్చుపెడుతూ ఉండి ఉంటాడు పైగా ఏడొందలు జీతం ! కనుక అతనిమీద చట్టబద్ధమైన చర్యేదైనా తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు

అంతలో ఎక్కడినుంచో దూకుడుగా ప్రవేశించాడు ధర్మకుమార్!

''వీటిమీద సంతకాలు పెట్టండి?'' గర్జించాడు తల్లిదండ్రులకు రెండు డాక్యుమెంట్లు చూపించి

''ఏమిటవి? మళ్లీ మమ్మల్ని ఏం ముంచటానికి?'' పేలవంగా ప్రశ్నించారు వెంకట్రామయ్యగారు

''అదంతా మీ కనవసరం! ముందు పెడతారా లేదా?'' హుంకరించాడు ధర్మకుమార్!

''సంతకాలు పెట్టమని ఖచ్చితంగా చెప్పండి మావగారూ?'' సుశీల కర్కశంగా అంది అవే కొంపలంటుకుపోయే కాగితాలో అని ఊహించి

''అయితే అఘోరించండి! అందరూ కలిసి!'' అంటూ, ఆ డాక్యుమెంట్లు రెండు తండ్రి దగ్గర పడేలా విసిరికొట్టి ఓ మడతపెట్టిన కాగితాన్ని సుశీల ముఖంమీద కొట్టి విసురుగా బయటి కెళ్ళిపోయాడు ధర్మకుమార్ కిందపడిన కాగితాన్ని తీసి వదిన కిచ్చింది రాగిణి అందులో ఏముందోనని అందరూ ఆతృతగా సుశీలవైపు చూస్తున్నారు సుశీల ఆ ఉత్తరం పైకి చదవసాగింది అందులో యిలా వుంది

ప్రియమైన నాన్నగారికి –

నమస్కారములు

ఈసరికి నన్ను మీరంతా ఓ బద్ధవిరోధి కింద జమకట్టి దుష్టుడని, పరమదుర్మార్గుణ్ణని అనుకుంటారని ఊహించలేనంత అవివేకిని కాను కాని నేను దుష్టుణ్ణయినా ఫరవాలేదు నా ఆశయాలను మీరంతా దయచేసి సఫలంచేస్తే !

మీరు నాకు పదివేలిచ్చిన మాట నిజమే! కాదనను కానీ ఒక్కసారి మీరు వెనక్కితిరిగి చూసుకోండి! మీ జీవితాన్ని సమీక్షించుకోండి! రిటైరయిన తరువాత మీ భవిష్యత్తును గురించి ఆలోచించారా? తిండిగింజలకోసం ఒక్క ఎకరం పొలమన్నా కొనుక్కోగలిగారా? మీ సర్వీసు మొత్తంలో ? ఒక్క పూరిపాకయినా స్వంతంగా వెయ్యగలిగారా? ఒకవేళ నా మనస్సుమారి యీ వయస్సులో మీ పోషణభారాన్ని స్వీకరించకపోతే ? మీ పరిస్థితి ఏమవుతుందో ఊహించారా? పెళ్ళీడు కొచ్చిన కూతురి పెళ్లిచేసి రొమ్ములమీద కుంపటి దింపుకోవాలనే తహ తహ మీలో ఉందా? వీటన్నిటినీ విస్మరించి ! ఆడంబరంగా కనిపించాలని లక్జూరియస్ ఆర్టికల్స్ కొనాలని! వాళ్ళకు వీళ్ళకు డిన్నర్లివ్వాలనే మనస్థితిలో వున్నారు! పాత కొత్తల సంధిలో కొట్టుమిట్టాడుతూ

పాతకాలపు అమ్మ గూడా మిమ్మల్నిబట్టి మీ ఒరవడినే అనుసరించాలనుకుంటోంది మనిషికి ముఖ్యంగా కావలసింది తిండి ! బట్ట ! తలదాచుకొనేందుకు ఓ పంచ –! తరవాతనే యితర సుఖాలు కాని ఆ సుఖాలకన్న ముఖ్యమయినది . బాధ్యతాయుతమైనది చెల్లెలి పెళ్లి! ఈ విషయాలు మీ మనసులో హత్తుకునేట్లు చేయాలని శాయశక్తులా ప్రయత్నించి . విఫలుణ్ణయి విసుగెత్తి . యిక యిలా లాభంలేదనుకొని మీయెడల తెచ్చిపెట్టుకున్న కాఠిన్యం చూపించాను మీ అందరి దృష్టిలో దుష్టుణ్ణయిపోయాను కానీ యిప్పుడు నా ధ్యేయం నెరవేరింది. అదే నాకు సంతృప్తి!

మీ కిచ్చిన డాక్యుమెంట్లలో ఒకటి .! మీ పేర ఒక ఎకరం పొలం కొనుగోలు తాలూకు దస్తావేజు! రెండవది అమ్మ పేర ఒకమాదిరి యిల్లు కొనటం తాలూకు దస్తావేజు! యికనయినా వాటిమీద నిరభ్యంతరంగా సంతకం పెడతారని ఆశిస్తున్నాను ఇకపోతే స్టేట్ బాంకులో పని చేస్తున్న ఒకతనిని రాగిణికి సంబంధం చూశాను. అతను మీకు చెల్లెలికి తప్పక నచ్చుతాడని నా నమ్మకం! నచ్చిన వెంటనే పెళ్లి ఏర్పాట్లు చేయిస్తాను వీటన్నిటికీ డబ్బు ఎక్కడిదనే అనుమానం మీకు కలగవచ్చుగదా! కలిసొచ్చిన అదృష్టంలా అయిదువేలు ఆఫీసు అరియర్స్ సమయాని కందుకున్నాయి జి పి ఎఫ్ ఇన్సూరెన్సు లోనులు యితర సేవింగ్స్ డిపాజిట్లలోని విత్ డ్రాయల్స్ కలిపి మొత్తం పాతికవేలు! పోగయ్యాయి మీదో పదివేలు వుండనే ఉందిగదా! ఈ మొత్తంతో అన్నీ సక్రమంగా జరుగుతాయి మీరేం ఆందోళన పడవద్దు

ఇప్పుడు చెప్పండి! నేను దుష్టుణ్ణికదూ! పరమదుర్మార్గుణ్ణి, నీచుణ్ణి కదూ! నన్ను మీరెవరూ క్షమించరు క్షమించలేరుగదూ!

ఇట్లు,

మీ కడుపున చెడబుట్టిన కొడుకు

ధర్మకుమార్

ఉత్తరం చదవటం సుశీల ముగించగానే అందరి కళ్ళు ఆనందంతో చెమర్చి పశ్చాత్తాపంతో వర్షించసాగాయి

## మినీ ఇంటర్వ్యూ

రేపల్లె కాలేజీలో బి కాం ఫైనలియర్ చదువుకుంటున్న అలహరి హేమచంద్ సోషల్‌లీగ్ సభ్యుడు యింట్లో చదరంగం, చిత్రలేఖనం – పత్రికల చదవటం – వాటిమీద అభిప్రాయాలు రాయడం ఈ అబ్బాయి హాబీలు అయితే బయట షటిల్‌కాక్ ఆట ఇష్టం క్రికెట్ సరదా కూడా వుంది వాళ్ల వూళ్లో వోసారి ఉచిత నేత్ర చికిత్సా కేంద్రం పెడితే దానిలో చేరి రోగులకి సేవ చేశాడట బొమ్మలు వేసి, ఆటలు ఆడి ప్రశంస అందుకుంటున్న హేమచంద్‌లో రచయిత కావాలన్న అభిలాష వుంది అన్నిరకాల సినిమాలు చూస్తాడు లైబ్రరీలకి వెళ్తాడు 'స్టార్స్' అంటే మామూలు మనుషులేనన్న సంగతి గ్రహించిన యీ స్టూడెంట్ ''పేకాట'' అదీ యింట్లోనే ఆడతానని చెప్పాడు



అన్ని కాలేజీల్లాగే వాళ్ల కాలేజీలోను ఆటల స్థలం లేదు సైకిల్‌మీద తిరిగే యితనికి రైలు స్టేషన్‌లో, సినిమాహాలు దగ్గర క్యూలంటే విసుగు ముందుగా టికెట్‌లు తెప్పించేసుకుంటాడట అందుకని!

ఎన్నో హాబీలున్నాయి అతని బొమ్మలు వాళ్ల కాలేజీలో ఓసారి ప్రదర్శించారు హిందీ సినిమాలు చూస్తాడు టెన్నిస్‌లో విజయ అమృతరాజ్, క్రికెట్‌లో విశ్వనాథ్, స్టార్స్‌లో విజయ్‌ఆరోరా, జీనతమన్‌ట ఇతని కిష్టం మంచి ఫ్యూచర్ వున్న వాడేననిపించింది [పి]